
# డయల్ 112 అత్యవసర సేవల ప్రారంభం

**ఒకే నంబర్‌తో 18 అత్యవసర సేవలు ప్రజలకు అందుబాటులోకి**

**కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్**



4


అక్షరశక్తి
The Power of Pen
Evening Daily

బుధవారం 5 ఆగస్టు 2026 వరంగల్ సంపుటి: 20 సంచిక: 275 పేజీలు 07

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కేంద్ర మంత్రితో సమావేశమయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్‌శక్తి శాఖకు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మాణంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి వివరించారు. - అక్షరశక్తి, ఢిల్లీ

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

# బిజీ బిజీగా..



- ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- పలు సాగునీటి ప్రాజెక్టులపై చర్చ
- తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు అనుమతులు ఇప్పించాలని, పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని వినతి

6





# ఈనెల 9న పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభ

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి**

**అక్షరశక్తి, నర్సంపేట :** దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా నిర్వహించనున్న సంస్మరణ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 9, 10వ తేదీల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం సంస్మరణ సభలో పాల్గొననున్న నేపథ్యంలో, నేడు నల్లబెల్లి మండలంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి



చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో ఖాళీల భర్తీ ఎప్పుడో?

- మూడు నెలలుగా ఏసీపీ పోస్టు ఖాళీ
- సీఐలు, ఎస్సైల కొరతతో పెరుగుతున్న పనిభారం

6

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక అధికారుల పోస్టులు నెలల తరబడి ఖాళీగా ఉండటంతో పోలీసు వ్యవస్థ పనితీరుపై ప్రభావం పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వరంగల్ డివిజన్ ఏసీపీ పోస్టు మూడు నెలలకుపైగా ఖాళీగా ఉండటంతో పాటు పలు పోలీస్ స్టేషన్లలో సీఐలు, ఎస్సైలు లేకపోవడం వల్ల మిగిలిన అధికారులపై అదనపు పనిభారం పడుతోంది. - అక్షరశక్తి, హన్మకొండ క్రైమ్



5-08-2026_Layout 1 05-08-2026 22:05 Page 2







# ఉపాధ్యాయులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



**అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్:** రాబోయే రోజుల్లో సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోకుండా వుండాలంటే సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని వరంగల్ పోలీస్ కమినషర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ సూచించారు. సురక్షా కా తిరంగా కార్యక్రమములో భాగంగా సెంట్రల్ పోలీసుల అధ్వర్యంలో బాల సముద్రంలోని కాళోజీ కళా క్షేత్రంలో సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠాశాల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈ కార్యక్రమములో సైబర్ విభాగం అధికారులు ముందుగా సైబర్ నేరగాళ్ళు నేరాలు పాల్పడే తీరుతో ఏవిధంగా అప్రమత్తంగా వుండాలని వివరించడంతో పాటు పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతి కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును దొచుకుంటున్నారు. ఇలాంటి సంఘటలు వింటున్న, ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన వున్న కూడా ప్రజలు సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసాలకు గురౌవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణంలో ప్రజల్లో వున్న అత్యాశ కారణంతో పాటు, భయం, అత్యవసరం లాంటి కారణాల కారణంగా సైబర్ మోసాల బారీన పడుతున్నామని, సెల్‌ఫోన్ వినియోగం ద్వారా కొద్ది మనలో ప్రశాంత తగ్గిందని. ముఖ్యంగా సెల్ ఫోన్ల వినియోగం సమయంలో అప్రమత్తంగా వుండాలని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లు, ఫోటోలపై క్లిక్ చేయడం చాలా ప్రమాదమని, తమ సెల్‌ఫోన్ ఏ వ్యక్తుల అధీనంలోకి వెళ్తుతుందో తెలియదని. ప్రతి సెల్‌ఫోన్ వినియోగదారుడు తప్పని సరిగా ప్రవైయిట్ సెట్టింగ్‌ల్లో మార్పు చేసుకోవడం శ్రేయస్సుకరమని. అలాగే పిల్లలకు ప్రవైయిట్ లైఫ్, పబ్లిక్ లైఫ్‌ల పట్ల అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఎంతో మంది తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫోటోలను సమాచారాన్ని సోషల్ మీడియాల ద్వారా పంచుకోవడంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని. ఆన్‌లైన్ ద్వారా చేసే కొనుగోలు సమయంలో ప్రతి ఒక్కర అప్రమత్తతో పాటు, అవగాహన కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం ఉపాధ్యాయుల చేత పోలీస్ అధికారులు సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా వుంటామంటూ ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ రూపోందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, విద్యాశాఖ సి.యం.ఓ సుమ, హన్మకొండ, సైబర్ క్రైమ్, ఎస్.బి ఎసిపిలు నర్సింహరావు, వెంకటరమణ, జాన్ నర్సింహులు, ఇన్స్‌స్పెక్టర్లు రజింత్, శివకుమార్, రవికుమార్,అశోక్, ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# స్ఫూర్తి కార్యక్రమం విద్యార్థినుల్లో చైతన్యం పెంపొందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**అక్షరశక్తి, వర్ధన్నపేట :** జిల్లాలో నిర్వహిస్తున్న 'స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట గిరిజన బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థినులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో రాజ్యాంగంలోని నాలుగో స్థంభంగా భావించే జర్నలిజం ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థినుల విద్యాభ్యాసం, ఆరోగ్యం, వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సదు-పాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు, కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థినులు భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరుచుకొని స్వీయ చైతన్యంతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కోసం ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివే అలవాటు పెంచుకోవాలని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వంట సామాగ్రి నిల్వలు పరిశీలించారు. వర్షాకాలం జాగ్రత్తంగా శుభ్రత పరిశుభ్రత పాటించాలని వార్డెన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిబీసీడీఓ పుష్పలత, డి టి డి ఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ విజయ్ సాగర్,ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# దురాశే సైబర్ నేరగాళ్లకు ఆయుధం

## వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దు

**అక్షరశక్తి, హనుమకొండ :** దురాశ, అవగాహన లేమిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని, అప్రమత్తతతో వ్యవహరిస్తేనే ఇటువంటి నేరాలను నివారించవచ్చని హనుమకొండ డీసీపీ ధార కవిత అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి, డీసీపీ ధార కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాల వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రయోజనాలు, తక్కువ ధరలకు వస్తువుల విక్రయం, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడులపై అధిక లాభాలు వంటి ఆశాజనకమైన ఆఫర్లతో ప్రజలను వలలో వేసుకుంటున్నారని చెప్పారు. అనంతరం ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, డెబిట్, క్రెడిట్ కార్డు సమాచారం, వ్యక్తిగత వివరాలను ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లింకుల ద్వారా సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు పింగిలి ప్రశాంత్ రెడ్డి, నరసింహారావు, డీఆర్‌డీఓ మేన శ్రీనుతో పాటు జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



5-08-2026_Layout 1 05-08-2026 22:05 Page 3



# పంట కుంటల ఏర్పాటుతో జల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి

**అక్షరశక్తి, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా పంట కుంటల (ఫామ్ పాండ్స్) ఏర్పాటులో నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శేషాద్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, ఎంపీఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జలసిరి గ్రామ అభివృద్ధి ప్రణాళిక అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పంట కుంటల ఏర్పాటు వల్ల వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, సాగునీటి లభ్యత వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని



తెలిపారు. ఈ అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పంట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే పంట కుంటలు ఏర్పాటు చేసి ప్రయోజనాలు పొందుతున్న ప్రాంతాలకు రైతులను తీసుకెళ్లి ప్రత్యక్షంగా వాటి ఉపయోగాలను వివరించాలని అధికారులకు సూచించారు. దీనివల్ల రైతుల్లో అవగాహన పెరిగి పంట కుంటల ఏర్పాటుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అన్ని అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం సాధించి, గ్రామ సభల ద్వారా త్వరితగతిన సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాస్త్రీయ ప్రణాళికతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే గ్రామీణాభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జల సంరక్షణ చర్యలు అత్యంత అవసరమని అన్నారు. పంట కుంటలు, ఊర కుంటలు, ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని భవిష్యత్ అవసరాలకు వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్. రమాకాంత్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### ఆగస్టు 5 నుంచి 12 వరకు రిజిస్ట్రేషన్

**అక్షరశక్తి, హైద్రాబాద్:** తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026---27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ (MBBS), బీడీఎస్ (BDS) కోర్సుల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లలో ప్రవేశాల కోసం కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ UG 2026లో క్వాలిఫై అయిన విద్యార్థులు ఆగస్టు 5 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 12 సాయంత్రం 6 గంటల వరకూ ంఎవఋుఎవ్.ఎష్ట్రవ.ఱఅ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. సీట్ల మ్యాట్రిక్స్‌ను వెబ్ ఆప్షన్లకు ముందు ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు ప్రాస్పెక్టస్‌ను పూర్తిగా చదివి, అర్హతలు, రిజర్వేషన్లు, అవసరమైన ధ్రువపత్రాలు, నిబంధనలను పరిశీలించి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని విశ్వవిద్యాలయం సూచించింది. పూర్తి వివరాలు, సమాచారం కోసం knruhs.telangana.gov.in వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరింది.




## సమాజ అభివృద్ధికి మహిళా విద్యే బలమైన పునాది

**అక్షరశక్తి, హనుమకొండ :** ఒక స్త్రీ విద్యావంతురాలైతే ఆమె కుటుంబాన్నంతా విద్యావంతులుగా తీర్చిదిద్దుతుందని సమాజ అభివృద్ధికి మహిళా విద్యే బలమైన పునాది" అని ప్రముఖ సామాజికవేత్త, 'ఐ లవ్ రీడింగ్ -- ఐ లైక్ లైబ్రరీ' కార్యక్రమం వ్యవస్థాపకుడు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. 'ఐ లవ్ రీడింగ్ -- ఐ లైక్ లైబ్రరీ' కార్యక్రమంలో భాగంగా హనుమకొండ వడ్డేపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు విలువైన ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలతో పాటు నీట్ (NEET) మెటీరియల్‌ను కళాశాల ప్రిన్సిపాల్ కవితకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, చదివిన పుస్తకాలను తూకానికి అమ్మివేయకుండా అవసరమైన విద్యార్థులకు అందించడం ద్వారా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని 'ఐ లవ్ రీడింగ్ -- ఐ లైక్ లైబ్రరీ' పేరుతో చేపడుతున్న పుస్తకాల సేకరణ, పంపిణీ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్య లక్ష్యాలను చేరుకునే అవకాశం కలుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ అజయ్ కుమార్, అధ్యాపకులు శిరీష, స్వామి అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సికేఎం కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం




**అక్షరశక్తి,వరంగల్:** దేశాయిపేటలోని సికేఎం గవర్నమెంట్ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కేఎల్వీ వరప్రసాద్ రావు ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, ఎన్సీసీ విద్యార్థులు సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్య అతిథి సీఐ ఎం.ఏ. సుకూర్ మాట్లాడుతూ బ్యాంక్ వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ బ్రాంచ్ కానిస్టేబుల్ రాజు సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను పంచుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పి. సతీష్ కుమార్, అనిల్ కుమార్, డాక్టర్ భరత్, అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఆగస్టు 10లోగా అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుదీకరణ పూర్తి

### మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా ఆదేశం

### ఎన్‌పీడీసీఎల్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష

**అక్షరశక్తి, హైదరాబాద్:** రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించే పనులను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, ఐఏఎస్ టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డైరెక్టర్ వి. మోహన్ రావు, చీఫ్ ఇంజినీర్ సురేందర్, ఆదిలాబాద్, నిజామాబాద్, జనగామ, ఖమ్మం, ములుగు, రాజన్న సిరిసిల్ల సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజినల్ ఇంజినీర్లు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా శృతి ఓజా మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సదు-పాయం కల్పించే పనులను వేగవంతంగా చేపడుతున్న టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న కేంద్రాల పనులను జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారులతో సమన్వయం చేసుకుంటూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఒక్క అంగన్‌వాడీ కేంద్రం కూడా మిగలకుండా రోజువారీ లక్ష్యాలతో పనులు చేపట్టి ఆగస్టు 10లోగా అన్ని విద్యుదీకరణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అవసరమైన మీటర్లు, మెటీరియల్‌ను అందుబాటులో ఉంచి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే ప్రతి రోజు పనుల పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా సాధిస్తామని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, చీఫ్ ఇంజినీర్ సురేందర్, డివిజినల్ ఇంజినీర్ మర్రెడ్డి, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఆయా జిల్లాల విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



5-08-2026_Layout 1 05-08-2026 22:05 Page 4



# తెలంగాణలో డయల్ 112 అత్యవసర సేవల ప్రారంభం

## ఒకే నంబర్‌తో 18 అత్యవసర సేవలు ప్రజలకు అందుబాటులోకి

## కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్




**అక్షరశక్తి, హైదరాబాద్, ఆగస్టు 5:** తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసింది. ఇకపై అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వేర్వేరు శాఖల ఫోన్ నంబర్లను గుర్తుంచుకోవాల్సిన అవసరం లేకుండా, డయల్ 112 అనే ఒకే నంబర్ ద్వారా వివిధ అత్యవసర సేవలను పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది.

హైదరాబాద్‌లోని అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సీవీ ఆనంద్ బుధవారం డయల్ 112 సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల డీజీలు, పోలీస్ కమిషనర్లు, సీఐడీ చీఫ్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సహాయాన్ని అందించడమే డయల్ 112 సేవల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ప్రమాదాలు, నేరాలు, అగ్నిప్రమాదాలు, వైద్య అత్యవసర పరిస్థితులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన అత్యవసర అవసరాలు సహా మొత్తం 18 రకాల అత్యవసర సేవలు ఇకపై ఒకే నంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఇప్పటివరకు పోలీస్ కోసం 100, అగ్నిమాపక శాఖ కోసం 101, అంబులెన్స్ కోసం 108 వంటి వేర్వేరు నంబర్లను వినియోగించాల్సి వచ్చేది. ఇప్పుడు వాటి స్థానంలో డయల్ 112 ప్రధాన అత్యవసర నంబర్‌గా పనిచేస్తుంది. ప్రజలు ఒకసారి 112కు కాల్ చేస్తే, అవసరమైన శాఖకు సమాచారం వెంటనే చేరి, సమీప బృందాలను అప్రమత్తం చేసే విధంగా సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేశారు.

కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కాల్ మేనేజ్‌మెంట్, సంఘటనల పర్యవేక్షణ, సంబంధిత శాఖల మధ్య సమన్వయం, వాహనాల ట్రాకింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి.

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్, అగ్నిమాపక, వైద్య సేవలతో పాటు ఇతర అత్యవసర విభాగాల సమన్వయంతో ఈ వ్యవస్థ పనిచేయనుంది. ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ఆలస్యం చేయకుండా 112కు కాల్ చేసి సహాయం పొందాలని అధికారులు సూచించారు.

---

# గ్రామీణ పారిశుద్ధ్య సేవల బలోపేతానికి కేంద్ర బృందం అధ్యయనం

**రెండు రోజుల పాటు ములుగు జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన**

**అక్షరశక్తి, ములుగు:** గ్రామీణ పారిశుద్ధ్య సేవల బలోపేతానికి కేంద్ర బృందం ములుగు జిల్లా లోని చల్వాయి, మేడారం గ్రామాలలో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కింద గ్రామీణ పారిశుద్ధ్య ఆస్తులు, సేవల నిర్వహణకు భవిష్యత్తులో అవసరమయ్యే నిధుల అంచనపై అధ్యయనం నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ బృందం, యూనిసెఫ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ఇటువంటి అధ్యయనాలు దోహదపడతాయని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధ్యయన నివేదికను సమర్పించాలని బృందాన్ని కోరారు. సంబంధిత శాఖల సమన్వయంతో అధ్యయన బృందానికి అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో ఈ అధ్యయనం నిర్వహించబడుతోంది. గ్రామీణ పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల నిర్వహణ, నిర్వహణ వ్యయాలు, భవిష్యత్ నిధుల అవసరాలను అంచనా వేయడం ఈ అధ్యయనం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా తెలంగాణ, అసోం, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ అధ్యయనం చేపట్టనుండగా, తెలంగాణలో ములుగు, నారాయణపేట జిల్లాలను ఎంపిక చేశారు. ములుగు జిల్లాలో చల్వాయి, మేడారం గ్రామ పంచాయతీలను అధ్యయనం కోసం గుర్తించినట్లు తెలిపారు.

ఆగస్టు 5, 6 తేదీల్లో రెండు రోజుల పాటు కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి గ్రామీణ పారిశుద్ధ్య సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించనుంది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు, కేంద్ర ఐఈజీ బృంద సభ్యులు డాక్టర్ నితీష్ ఖన్నా, అనుకేత్, యూనిసెఫ్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీహరి నక్క, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి. రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, ఏడీపీ ఎం. వెంకటనారాయణ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్లు మైమున్నిస్సా, షర్పున్నిస్సా తదితరులు పాల్గొన్నారు.





## హనుమకొండ టెక్నికల్ డీఈగా బాధ్యతలు స్వీకరించిన గణేష్

**అక్షరశక్తి, హనుమకొండ :** ఇటీవల బదిలీపై వచ్చి హనుమకొండ టౌన్ ఎన్పీడీసీఎల్ టెక్నికల్ డీఈగా బాధ్యతలు స్వీకరించిన గణేష్ ను 327 యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 327 కంపెనీ అధ్యక్షులు పి మహేందర్ రెడ్డి. రాష్ట్ర నాయకురాలు తులసి రెడ్డి. హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిట్ల ఓదేలు. ధోనికల సదయ్య. సిటీ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు. సందీప్ రాజా. మోహన్. జిల్లా నాయకులు జస్వంత్ కుమార్. సునీల్ కుమార్. అమరేందర్ రెడ్డి. చింతలపూడి సతీష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

---

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



**అక్షరశక్తి, హన్మకొండ క్రైం :** జనగామ – కోమళ్ల మధ్య ఉన్న టోల్ గెట్ సమీపంలో బైక్ పై వస్తున్న కానిస్టేబుల్ ధనుంజయ ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కొద్దిరోజుల క్రితం పాలకుర్తి కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు ధనుంజయ. ప్రస్తుతం ఆయన హసనపర్తి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది.

---

## రేణ్యాతండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**అక్షరశక్తి, కొత్తగూడ :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ సూచనల మేరకు డి.ఎస్.పి తిరుపతి రావు ఆదేశాల ప్రకారం కొత్తగూడ మండలం రేణ్య తండా గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దీనిలో భాగంగా 38 లీటర్ల గుడుంబా, 120 కేజీల బెల్లం, ఎనిమిది వందల లీటర్ల గుడుంబా పానకం, స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఈ ఆపరేషన్ గూడూరు సిఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తగూడా గంగారం ఎస్సైలు రాజ్ కుమార్, కోటేశ్వరరావు తో పాటు స్పెషల్ పార్టీ, సివిల్, టీజీఎస్పీ సిబ్బంది మొత్తం 40 మంది పాల్గొన్నారు.



# 30 ఏళ్ల దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని**

**విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహార చెక్కు అందజేత**



**అక్షరశక్తి, హనుమకొండ, ఆగస్టు 5:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ పరిధిలో గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడుతున్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని కూడా కొందరు కావాలనే అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్న ఇలాంటి అభివృద్ధి నిరోధకులను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పోతురవేణ శివకుమార్ కుటుంబానికి అండగా నిలిచేందుకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక పరిహార చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.



## ఈనెల 9న పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభ

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి**

**అక్షరశక్తి, నర్సంపేట :** దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా నిర్వహించనున్న సంస్మరణ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 9, 10వ తేదీల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం సంస్మరణ సభలో పాల్గొననున్న నేపథ్యంలో, నేడు నల్లబెల్లి మండలంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## టీజీసీపీజీఈటీ-2026 ఫలితాల విడుదల

అక్షరశక్తి, హైదరాబాద్ : టీజీసీపీజీఈటీ--2026 (TGCPGET-2026) ఫలితాలను హైదరాబాద్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి (ం+జంజు) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి (TGCHE) చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్, టీజీసీపీజీఈటీ--2026 చైర్మన్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ వెంకటేశం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామ్‌చంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ వెంకటరామ్ రెడ్డి, టీజీసీపీజీఈటీ--2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల, మాజీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి పాల్గొన్నారు. అలాగే టీజీసీపీజీఈటీ యూనివర్సిటీ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఆచార్య హనుమంతు, ఆచార్య సురేష్‌లాల్, ఆచార్య వెంకయ్య, ఆచార్య జ్యోతి, ఆచార్య సి. జె. శ్రీలత తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీసీపీజీఈటీ--2026 నిర్వహణ, ఫలితాల విడుదల ప్రక్రియ, తదుపరి ప్రవేశాల షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను అధికారులు విలేకరులకు వెల్లడించారు.

## ఈనెల 7న అఖిలభారత ఓబీసీ మహాసభ

**అక్షరశక్తి,హన్మకొండ :** బెంగళూరులో ఆగస్టు 7న జరిగే అఖిలభారత ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని మాజీ కుడా చైర్మన్, వరంగల్ ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బీసీ విద్యార్థి జెఏసి రాష్ట్ర కోఆర్డినేటర్ అరగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సుందరరాజు యాదవ్ చేతుల మీదుగా ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నమ్మించి మోసం చేస్తా ఉన్నాయని ఎన్నికల సమయాల్లో మాత్రమే బీసీలను వాడుకొని గద్దెనెక్కిన తర్వాత మర్చిపోతా ఉన్నారని మండిపడ్డారు. వెంటనే బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖను బీసీ మహిళలకు సబ్ కోటాను కల్పించాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గొట్టె మహేందర్, సుమన్, పర్వతాలు, రవి, రాజశేఖర్, శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.





## తల్లిపాల వారోత్సవాలు

**అక్షరశక్తి, వరంగల్ :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ కందికట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు తొలి టీకా సంపూర్ణ పోషకాహారం పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వాలని అన్నారు. మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే తల్లి ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.

5-08-2026_Layout 1 05-08-2026 22:05 Page 6



# కమిషనరేట్‌లో ఖాళీల భర్తీ ఎప్పుడో?

**మూడు నెలలుగా ఏసీపీ పోస్టు ఖాళీ**

**సీఐలు, ఎస్సైల కొరతతో పెరుగుతున్న పనిభారం**




**అక్షరశక్తి, హన్మకొండ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక అధికారుల పోస్టులు నెల తరబడి ఖాళీగా ఉండటంతో పోలీసు వ్యవస్థ పనితీరుపై ప్రభావం పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వరంగల్ డివిజన్ ఏసీపీ పోస్టు మూడు నెలలకుపైగా ఖాళీగా ఉండటంతో పాటు పలు పోలీస్ స్టేషన్లలో సీఐలు, ఎస్సైలు లేకపోవడం వల్ల మిగిలిన అధికారులపై అదనపు పనిభారం పడుతోంది. వరంగల్ డివిజన్ కమిషనరేట్‌లో అత్యంత కీలకమైన డివిజన్లలో ఒకటి. నగరంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, వీఐపీ బందోబస్తు, చట్టవ్యవస్థ నిర్వహణ వంటి బాధ్యతలు ఈ డివిజన్ పరిధిలోనే ఉంటాయి. అలాంటి కీలక స్థానమైన ఏసీపీ పోస్టు మూడు నెలల పదిహేను రోజులుగా ఖాళీగా ఉండటంపై ప్రజలు, పోలీసు వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.

ఇదిలా ఉండగా, వరంగల్ తూర్పు నియోజకవర్గం ఈ డివిజన్ పరిధిలో ఉండటంతో రాజకీయ కారణాల వల్లే నియామకం ఆలస్యం అవుతోందనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

ఇటీవల నెక్కొండ పోలీస్ స్టేషన్ ఎస్సై మహేందర్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలు ప్రాథమికంగా నిజమని తేలడంతో ఆయనను సస్పెండ్ చేశారు. అంతకుముందు నందిరాం నాయక్, మట్టెవాడ సీఐ గోపి, నర్సంపేట సీఐలపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పలు కీలక పోస్టులు ఖాళీ అయ్యాయి. దీంతో కమిషనరేట్‌లో అధికారుల కొరత మరింత పెరిగింది. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఇటీవల జరిగిన బదిలీలతో ఎస్సైతో పాటు ఇద్దరు సీఐలు ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపైనే అదనపు భారం పడుతోంది. దీంతో ప్రజలకు అందాల్సిన సేవల్లో ఆలస్యం జరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జనగామ పోలీస్ డివిజన్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ ఏసీపీ పోస్టు రెండు నెలలుగా ఖాళీగా ఉంది. ఐపీఎస్ అధికారి పండరి చేతన్ నియతి బదిలీపై వెళ్లిన తర్వాత ఇప్పటివరకు కొత్త అధికారిని నియమించకపోవడంతో పరిపాలనా వ్యవహారాలపై ప్రభావం పడుతోందని సమాచారం.

ఏసీపీ స్థాయి అధికారుల కొరత కారణంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ, క్రైమ్ సమీక్షలు, పోలీస్ స్టేషన్ల తనిఖీలు వంటి కీలక బాధ్యతల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఒకే అధికారి పలువురు అధికారుల బాధ్యతలు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు.

ప్రస్తుతం వరంగల్ ఏసీపీ పోస్టు మూడు నెలల పదిహేను రోజులుగా ఖాళీగా ఉండగా, ధర్మసాగర్ సీఐ ఏఆర్‌కు అటాచ్ అయి నెల రోజులు దాటింది. నర్మేట్ట సీఐ పోస్టు కూడా ఖాళీగానే ఉంది. నెక్కొండ ఎస్సై సస్పెన్షన్‌కు గురై 20 రోజులు దాటినా కొత్త నియామకం జరగలేదు. వరుసగా ఖాళీలు ఏర్పడుతున్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో జాప్యం కొనసాగుతుండటంతో పోలీసు శాఖ పనితీరుతో పాటు ప్రజలకు అందే సేవలపైనా ప్రభావం పడుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఖాళీగా ఉన్న ఏసీపీ, సీఐ, ఎస్సై పోస్టులను ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు ఎప్పుడు భర్తీ చేస్తారన్న ప్రశ్న పోలీసు వర్గాల్లో వినిపిస్తోంది.

# బిజీ బిజీగా..

- **ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన**
- **పలువురు కేంద్రమంత్రులతో భేటీ**
- **పలు సాగునీటి ప్రాజెక్టులపై చర్చ**
- **తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు అనుమతులు ఇప్పించాలని, పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని వినతి**



**అక్షరశక్తి, ఢిల్లీ:** ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కేంద్ర మంత్రితో సమావేశమయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్‌శక్తి శాఖకు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మాణంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి వివరించారు.

CWPRS అధ్యయనం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందని తెలిపారు. ముంపులో 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని చెప్పారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా అవసరమైన నీటి సరఫరా సాధ్యం కాదని, అందువల్ల 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి కోరారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరా వల్ల విద్యుత్ వినియోగ భారం తగ్గుతుందని వివరిస్తూ, ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటి వసతి ఏర్పడుతుందని వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు.

ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ. శ్రీధర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయండి

పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పార్లమెంట్‌లో కేంద్ర మంత్రితో సమావేశమయ్యారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను ఖర్చు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని, ఫలితంగా ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని కేంద్ర మంత్రి గారికి వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

# సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ప్రతి ఉద్యోగికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలి

### జిల్లా ఎస్పీ డా. శబరీష్



**అక్షరశక్తి, మహబూబాబాద్ :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సురక్షా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ సైబర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులు, అధ్యాపకులతో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సైబర్ భద్రత, డిజిటల్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ మోసాల నివారణపై అవగాహన కల్పించారు. సదస్సులో స్టాక్ మార్కెట్ మరియు బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ--కేవైసీ మోసాలు, ఫేక్ లింకుల ద్వారా జరిగే మోసాలు, సోషల్ మీడియా మోసాలు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డీప్‌ఫేక్ మోసాలు వంటి వివిధ రకాల సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ, సైబర్ భద్రతపై పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు నేటి పరిస్థితుల్లో అత్యంత అవసరమని అన్నారు. కార్యక్రమంలో అందించిన సూచనలను ప్రతి సంస్థ, ప్రతి కార్యాలయం, ప్రతి ఉద్యోగికి చేరేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈసారి ముఖ్యంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్న సైబర్ నేరాల్లో దాదాపు 30 శాతం ఇన్వెస్ట్‌మెంట్ మోసాలే ఉన్నాయని పేర్కొన్నారు. పొదుపు చేసిన డబ్బును పెట్టుబడిగా పెట్టాలనుకునే ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఆర్థికంగా స్థిరపడిన వారినే సైబర్ నేరగాళ్లు ప్రధానంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో జరిగిన డిజిటల్ అరెస్ట్ మోసంలో ఓ రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు భారీ మొత్తంలో డబ్బు కోల్పోయినప్పటికీ, జిల్లా సైబర్ సెల్ సకాలంలో స్పందించి ఆ మొత్తాన్ని తిరిగి బాధితుడికి అందజేసిన విషయాన్ని వివరించారు. చివరిగా "సైబర్ భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు... ప్రతి పౌరుడి బాధ్యత. అప్రమత్తతే సైబర్ మోసాలకు శాశ్వత నివారణ." అని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పిలుపునిచ్చారు.



## స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

**అక్షరశక్తి, కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లోని కే-హబ్ ఆధ్వర్యంలో, టి-హబ్ సహకారంతో స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ తొలి సెషన్‌ను బుధవారం విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి-హబ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మెంటర్ మనోజ్ ప్రధాన వక్తగా పాల్గొని, వ్యవస్థాపకత పరిచయం, స్టార్టప్‌ల ప్రాథమిక అంశాలు, ఆలోచన నుంచి వాణిజ్యీకరణ, వ్యాపార ఆలోచనల ధ్రువీకరణ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మనోజ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్ (నీతి ఆయోగ్), టి-హబ్, BVIC, ALEAP--AIC, AIC-SANGAM, UNIDO-FLCTD Acceleratorతో పాటు పలు స్టార్టప్ ఇంక్యుబేటర్లు, విద్యాసంస్థల్లో మెంటర్‌గా సేవలందిస్తూ, వినూత్న ఆలోచనలను మార్కెట్‌కు అనువైన ఉత్పత్తులుగా తీర్చిదిద్దడంలో విశేష అనుభవం కలిగి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కే-హబ్ డైరెక్టర్ ప్రొఫెసర్ టి. సవితా జ్యోత్స్న, కోఆర్డినేటర్లు సిద్ధార్థ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయానికి క్రమశిక్షణే పునాది: గూడూరు సీఐ



**అక్షరశక్తి, కొత్తగూడ :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో గూడూరు సీఐ విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, క్రమశిక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శకత్వం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణే విజయానికి మొదటి మెట్టు అని అన్నారు. ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సూచనలను గౌరవించి, పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అపజయాలను చూసి నిరాశ చెందకుండా, వాటిని విజయానికి పునాదులుగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం గూడూరు సీఐ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థుల చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, ఆసక్తుల గురించి అడిగి తెలుసుకుని, వారు ఎలాంటి రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి, నిజాయితీతో, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాన్ని తప్పకుండా సాధించగలరని ప్రోత్సహించారు. విద్యార్థులు కూడా సీఐతో స్వేచ్ఛగా తమ సందేహాలను పంచుకోగా, ఆయన వాటికి సమగ్రంగా సమాధానాలు ఇస్తూ వారికి స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వారి భవిష్యత్ లక్ష్యాల సాధనకు మార్గనిర్దేశకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై రాజు కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### బొట్ల చక్రపాణి పిలుపు



**అక్షరశక్తి, పరకాల :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీలకు నష్టం చేసే విధానాల నిరసిస్తూ ఈనెల 10న జరిగే దేశవ్యాప్త జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి కార్మికులకు రైతు వ్యవసాయ కూలీలకు పిలుపునిచ్చారు. ఈరోజు పరకాల పట్టణంలో కార్మికులలో కరపత్రంతో విస్తృ త ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలు లాగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టాన్ని ని రద్దుచేసి విబిజి రాంజీ పథకం ద్వారా ఉపాధి కూలీల పొట్టన కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నష్టం చేసే విధంగా ఇతర దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమ చేసుకోవడం ద్వారా ఇక్కడ ఉన్న రైతులు నష్టపోయే అవకాశం ఉందని అలాగే విద్యుత్ సంస్కరణ బిల్లు విత్తన చట్టం మూలంగా రైతంగం తీవ్రంగా నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జైలువరో కార్యక్రమంలో సకల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.